

## సుబ్రహ్మణ్యేశ్వరుడి సన్నిధిలో..

మోపిదేవి: శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని శనివారం ఏపీ బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సత్యనారాయణ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.



## పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

ఢిల్లీ, అహ్మదాబాద్ ప్రాంతాల నుంచి చంటిబిడ్డలను తీసుకొచ్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఐదుగురు మహిళలను ఎన్టీఆర్ జిల్లా పోలీస్ యంత్రాంగం అరెస్టు చేసింది. –8లో



## ద్వాదశ ప్రదక్షిణలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్లకు ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవ జరిగింది.




## న్యూస్‌రీల్

### పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ తనిఖీలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలం గోళ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో జరుగుతున్న వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. గర్భిణులు, పిల్లలకు ఇస్తున్న టీకాలు, వ్యాక్సిన్ నిల్వలు, ఉష్ణోగ్రతల నిర్వహణ, రిజిస్ట్రేషన్ వంటి అంశాలను పరిశీలించారు. లేబొరేటరీలో పరీక్షలు చేస్తున్న వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఎన్‌సీడీ–సీడీ సర్వేను పరిశీలించారు. అక్కడి నుంచి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులకు పెడుతున్న ఆహారాన్ని పరిశీలించి రుచి చూశారు. పిల్లల ఆహార విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అక్కడి అంగన్‌వాడీలను ఆదేశించారు. కార్యక్రమంలో గోళ్లమూడి వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కృష్ణ, ఏఎస్‌ఎంలు, సీహెచ్‌ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### శరీరం కాలినవారికి ఉచిత ప్లాస్టిక్ సర్జరీలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శరీరం కాలిన వారికి ఉచిత ప్లాస్టిక్ సర్జరీలు నిర్వహించనున్నట్లు బర్న్ సర్వైవర్ మిషన్ సేవియర్ ట్రస్ట్ (బీఎస్ఎంఎస్) వ్యవస్థాపకురాలు నీహారి మండలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే ఈ నెల 7వ తేదీ లోపు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో జరిగే ఘటనల కారణంగా జరిగే ప్రమాదాల్లో శరీరం లోని కొన్ని భాగాలు కాలిపోతుంటాయని, అలాంటివారు ఆత్మన్యూనత భావానికి గురవుతుంటారని పేర్కొన్నారు. ఇలాంటివారు చికిత్స చేయించుకునేందుకు అవసరమైన ప్లాస్టిక్ సర్జరీ విధానం చాలా ఖరీదుగా ఉంటుందని తెలిపారు. వారి కోసం పూర్తిగా ఉచితంగా సేవలు అందించేందుకు బీఎస్ఎంఎస్‌ను స్థాపించినట్లు పేర్కొన్నారు. సేవలు పొందాలనుకునే వారు 78160 79234 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### గురుకుల పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీ

మోపిదేవి: మోపిదేవి మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల(బాలురు), జూనియర్ కళాశాలను బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సత్యనారాయణ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియెట్ విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి వసతి గృహంలో భోజనం, టాయ్‌లెట్స్ పరిశీలించారు. ఇంటర్మీడియెట్ పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని, పదో తరగతి విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత పొందడానికి స్ఫూర్తిని నింపారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ వీరరవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### జాతీయ యోగా పోటీలకు ఎస్‌ఆర్‌ఆర్ వ్యాయామ అధ్యాపకుడు



మధురానగర్(విజయవాసెంట్రల్): మాచవరం ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ డి. యుగంధర్ జాతీయ యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఇటీవల నిర్వహించిన జిల్లా, రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో విజయం సాధించిన డాక్టర్ యుగంధర్ ఆలిండియా సివిల్ సర్వీసెస్ యోగాసన కాంపిటీషన్‌లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో యుగంధర్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు. పోటీల్లో విజయం సాధించి కళాశాల పేరు ప్రఖ్యాతులు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఆదివారం పోటీల్లో పాల్గొనేందుకు యుగంధర్ బయలుదేరనున్నట్లు తెలిపారు

# విద్యార్థులతో ఆటలా!

- ఇంటర్మీడియెట్ బోర్డు లీలలు
- పది పరీక్షలు ముగిసిన వారంలోపే ఇంటర్ అడ్మిషన్లు
- అర్హత సాధించకుండానే ప్రవేశాలకు గ్రీన్ సిగ్నల్
- ఫలితాలు వచ్చాక పాస్ అయితే ఇన్... ఫెయిల్ అయితే ఔట్



పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థులు (ఫైల్)

మచిలీపట్నంఅర్బన్: ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్ల విషయంలో ఇంటర్‌బోర్డు లీలలు అన్నీ ఇన్నీ కావు. ఏప్రిల్ 7 నుంచి మొదటి సంవత్సరపు అడ్మిషన్లు, ఏప్రిల్ 1 నుంచి రెండో ఏడాది తరగతులను ప్రారంభించడానికి ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం టెన్త్ విద్యార్థులకు ఈ నెల 17న పబ్లిక్ పరీక్షలు మొదలుకానున్నాయి. ఇవి 31వ తేదీతో ముగుస్తాయి. పరీక్షల ఫలితాలు వెలువడేందుకు కనీసం 20 రోజుల సమయం పడుతుంది. అయితే ఏప్రిల్ ఏడో తేదీ నుంచే అడ్మిషన్లు నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రైవేట్ కాలేజీల లబ్ధికేనా..**

ప్రైవేటు కళాశాలలకు లబ్ధి చేకూరేలా పదో తరగతి పరీక్షలు ముగిసిన వారం రోజుల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించడం ఏ మేరకు సమ్మతమన్న సంశయం వ్యక్తమవుతోంది. ఇంటర్ బోర్డు అనాలోచిత నిర్ణయాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షల తర్వాత విద్యార్థులకు కొంతకాలం వెసులుబాటు కల్పించకుండా వెంటనే ప్రైవేటు యాజమాన్యాలు ఫీజుల రూపంలో దండుకునేలా బోర్డు అధికారులు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడంపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.

**గత ప్రభుత్వ హయాంలో..**

గత విద్యా సంవత్సరంలో (2023–24) పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించారు. ఫలితాలను 2024 ఏప్రిల్ 22న ప్రకటించారు. గత ప్రభుత్వంలో మే నెలాఖరుకు అడ్మిషన్లు చేశారు. సప్లిమెంటరీ ఫలితాలు 2024 జూన్ 22న విడుదలయ్యాయి.

**ఇది ఎలా సాధ్యం...**

ఈ ఏడాది మార్చి 17న మొదలై 31వ తేదీ పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో ఫలితాలు అందుకునేందుకు 20 రోజులు పట్టవచ్చు. తర్వాత మార్క్‌షీట్ తీసుకోవడానికి మరో 20 రోజులు పట్టొచ్చు. ఫలితాలు వచ్చే వరకు విద్యార్థి పాస్, ఫెయిల్ అన్నదానిపై స్పష్టత ఉండదు. పాస్ అయితే ఇన్ ఫెయిల్ అయితే కాలేజీ నుంచి ఔట్ అంటున్నారు. విద్యార్థుల మనోభావాలతో బోర్డు ఆడనుందని అర్థమవుతోందని తల్లిదండ్రులు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2025 ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లు ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభించడం ఎలా సాధ్యమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు ప్రయోజనాలు**

ప్రైవేట్ జూనియర్ కాలేజీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నిర్ణయాలు తీసుకుంటోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విద్యాసంస్థలు అధిక ర్యాంకులు, మంచి మార్కుల హామీ పేరుతో విద్యార్థులను అడ్మిషన్లకు ప్రేరేపిస్తున్నాయంటున్నారు. ముందుగా ఫీజు చెల్లించిన విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయితే కట్టిన ఫీజును తిరిగి ఇవ్వకపోవడంతో ఆర్థికంగా నష్టపోతారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పాఠశాలలో పదో తరగతి తర్వాత పరిపాలిత ప్లస్ టూ (ఇంటర్మీడియట్) వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. ఇలా చేస్తే ముందుగా అడ్మిషన్ల కోసం తొందర తగ్గించవచ్చని, విద్యార్థులకు అనుకూలమైన విద్యాపద్ధతిని రూపొందించవచ్చని అభిప్రాయపడ్డారు.

**ఒప్పంద జూనియర్ లెక్చరర్లు**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అర్హత పొందిన ఒప్పంద జూనియర్ లెక్చరర్ల పునరుద్ధరణ ఒప్పందంలో కూటమి ప్రభుత్వం నోవర్క్ నోపే మార్గదర్శకాలు జారీ చేసింది. అంటే మే నెల రోజుల పాటు అధ్యాపకులకు సెలవేలు ప్రకటించినట్లే. అయితే గతంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు తర్ఫీదు, సప్లిమెంటరీ వాల్యుయేషన్, రెండో సంవత్సరం విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహణను దృష్టిలో ఉంచుకొని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒప్పంద జూనియర్ లెక్చరర్లకు 2019 నుంచి 2023 వరకు మే నెల రోజుల జీతం అందిస్తూ వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 మే నెల జీతాన్ని కాంట్రాక్టు లెక్చరర్లు ఇప్పటికీ అందించలేదు. దీంతో 2025 మే నెల జీతం మీద అనిశ్చితి నెలకొని ఉంది.

> **అడ్మిషన్లు యాక్టివేట్ చేసేందుకే..**
>
> చాలా ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్లు జనవరి నుంచే మొదలుపెడుతున్నాయి. ప్రభుత్వ కాలేజీలు కూడా ఏప్రిల్ 7 నుంచి మొదటి సంవత్సరం అడ్మిషన్లు చేసుకోవాలని ఇంటర్మీడియెట్ బోర్డ్ ఆదేశాలిచ్చింది. జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు యాక్టివేట్ చేయడానికి బోర్డు తీసుకున్న నిర్ణయం. పరీక్షలు రాసి వచ్చిన పదో తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తాం. ఫలితాలు వచ్చాక పాస్ అయిన విద్యార్థులతో తరగతులు నిర్వహిస్తాం.
>
> – సాల్మన్‌రాజు, ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ అధికారి

## ‘ఇంటర్’ పరీక్షలు ప్రారంభం

**జిల్లాలో 24,323 మంది విద్యార్థులు హాజరు**



నోబుల్ కళాశాలలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

చిలకలపూడి(మచిలీపట్నం): ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. పరీక్షల కోసం జిల్లాలో 63 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి 8.30 గంటల తర్వాత అనుమతించారు.

**487 మంది గైర్హాజరు**

ఇంటర్మీడియెట్ పరీక్షల్లో మొదటి సంవత్సరం ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షకు మొత్తం 24,810 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 24,323 మంది విద్యార్థులు హాజరయ్యారు. 487 మంది విద్యార్థులు హాజరుకాలేదు. ఇంటర్మీడియెట్ ప్రాంతీయ అధికారి పీబీ సాల్మన్‌రాజు చిలకలపూడి, మచిలీపట్నం పోలీస్‌స్టేషన్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను ఆయన పరిశీలించారు. సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం బందరులోని నేషనల్ కాలేజ్, హిందూ, పద్మావతి కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన మౌలిక వసతులు పరిశీలించి సూచనలు చేశారు. జిల్లాలోని మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగలేదని ఆర్ఐవో సాల్మన్‌రాజు వివరించారు.

## మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు కృష్ణా వర్సిటీ



హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): తమిళనాడులోని పెరియార్ విశ్వవిద్యాలయంలో ఈ నెల మూడు నుంచి జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయం జట్టు పాల్గొనబోతుందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. కళాశాల నుంచి లోకేశ్వరి, సీహెచ్ ద్వారకేశ్వరి, టి.అరుణనాగదుర్గ, బి.సత్య, జి.మానస, వి.సుప్రియ, ఆంధ్ర లయోలా కళాశాల నుంచి డి.విజయలక్ష్మి, కె.గోత్రిని, బి.సుమశ్రీ, సిద్ధార్థ మహిళా కళాశాల నుంచి వర్షిని, సీహెచ్ భవ్య శ్రీ, డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి ఎస్‌డీ జాస్మిన్, లీలపద్మజ, ఎస్‌పీఎంహెచ్ కళాశాల మచిలీపట్నం నుంచి మహాలక్ష్మి, వికాస్ కాలేజీ నుంచి కె.శ్రీవిద్య ఎంపికైనట్లు పేర్కొన్నారు.

## గ్రామీణ, పట్టణాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

- ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్య చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని.. ఈ నేపథ్యంలో మార్చి 2 నుంచి 30వ తేదీ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేసేందుకు కలెక్టర్ లక్ష్మీశ శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రార్థన సమయానికి ముందే తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఆటంకం కలగకుండా లైన్లను తనిఖీ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్ యంత్రాంగం శాంతిభద్రతలను పర్యవేక్షించాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. నమాజ్ అనంతరం ముస్లింలు ఆహార సామగ్రి కొనుగోలు చేయడానికి దుకాణాలు అందుబాటులో ఉండేలా అనుమతులు మంజూరు చేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రార్థనలు ఆచరించే ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు గంట ముందే కార్యాలయాల నుంచి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు. వీసీలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ ఎండీ నూహూ అలీషా, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విద్యార్థులు ప్రతి అంశాన్ని అధ్యయనం చేయాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): న్యాయ విద్యార్థులు ప్రతి అంశాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, సామాజిక ఇంజినీర్లుగా వారి కర్తవ్యాలను విలువలతో నిర్వహించాలని ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి యు.దుర్గాప్రసాద్ అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఏఐఎల్‌యూ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్య అతిథి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన చట్టాలను అధ్యయనం చేయాలని, వస్తున్న మార్పులను పరిగణలోకి తీసుకుని సమాజ హితానికి ఎలా ఉపయోగపడాలో ఆలోచించాలన్నారు. ఏఐఎల్‌యూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు వారి చదువుతో పాటుగా, సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తించాలన్నారు. న్యాయవాదులు సంపాదన కంటే సామాజిక బాధ్యతకే ప్రాధాన్యమివ్వాలన్నారు. వీఐటీ యూనివర్సిటీ లా స్కూల్ డీన్ డాక్టర్ చక్కా బెనర్జీ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల్లో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు జరిగే ఉద్యమాలలో న్యాయ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ దివాకర్‌బాబు, గుంటూరు జె.సి.న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.సుధాకర్ బాబు తదితరులు మాట్లాడారు.

## వెబ్‌సైట్‌లో ఓపెన్ ఇంటర్ విద్యార్థుల హాల్‌టికెట్లు


వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆ సంస్థ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి యువీ సుబ్బారావు తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను వారి గుర్తింపు కార్డులను పరీక్ష కేంద్రంలోని సూపరింటెండెంట్‌కు చూపించి పరీక్షకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. కొంత మంది స్టడీ సెంటర్ల నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను సైతం అనుమతిస్తామని పేర్కొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరావతిలో వేంచేసియున్న బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. తొలుత స్వామివారికి చూర్ణోత్సవంలో భాగంగా ఉత్సవమూర్తులకు స్నపన చేసి నూతన వస్త్రాలంకరణ చేశారు. అనంతరం స్వామివారికి వసంతోత్సవం నిర్వహించారు. ఆలయ స్థానాచార్యుడు కౌశిక చంద్రశేఖరశర్మ మాట్లాడుతూ రథోత్సవం పూర్తయిన స్వామివారికి చూర్ణోత్సవం, వసంతోత్సవం నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం నిర్వహించే పూర్ణాహుతితో పంచాహ్నిక దీక్షతో నిర్వహించే బ్రహ్మోత్సవాలు ముగిశాయన్నారు. రాత్రి 10 గంటలకు నిర్వహించే ధ్వజారోహణ కార్యక్రమంతో స్వామివారి ఏకాంతసేవా మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. వసంతోత్సవ అనంతరం స్వామివారిని పల్లకీలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# శుభాలనిచ్చే రంజాన్

- నేటి నుంచి ప్రారంభం
- ప్రత్యేక ప్రార్థనలకు మసీదుల ముస్తాబు



విజయవాడ వన్‌టౌన్‌లో మసీదు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముస్లింలకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనది. ఈ నెలలో చేసే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం ఎన్నోరెట్ల ఫలితాలను అందిస్తుందని వారి విశ్వాసం. ఆదివారం నుంచి ఉపవాసదీక్షలు ప్రారంభమవుతాయని మతపెద్దలు తెలిపారు. రంజాన్ ప్రత్యేక నమాజ్‌లకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మసీదులు ముస్తాబయ్యాయి.

**ఖురాన్ అవతరించిన మాసం**

రంజాన్‌ను దివ్య ఖురాన్ భూమిపై అవతరించిన మాసంగా భావిస్తారు. ఈ నెల మొత్తం ముస్లింలు భక్తిశ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఈ నెలలో ‘నఫిల్’ చదివితే ‘ఫరజ్’ చదివినంతగా.. అంటే 70 సార్లు నమాజ్ చేసిన పుణ్యం వస్తుందని ఇస్లాం గ్రంథాలు ప్రబోధిస్తున్నాయి. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలకు (జకాత్, ఫిత్రాకు) ప్రాధాన్యమిస్తారు. ఈ నెల రోజుల్లో చేసిన దానాలు 70 రెట్లు అధిక ఫలితాన్ని అందిస్తాయని వారి నమ్మకం. ఈ నెలలో తాక్‌రాత్ రోజులకు ప్రత్యేకత ఉంది. ప్రతి ముస్లిం ఫిత్రా (నిర్ణీత దానం) తప్పనిసరిగా చేయాలి.

**ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు**

రోజా (ఉపవాసదీక్ష) పాటించే ముస్లింలు నమాజ్‌కు మొదటి ప్రాధాన్యమిస్తారు. దీని కోసం ఉమ్మడి జిల్లాలోని అన్ని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యోదయానికి ముందు (సహర్) నుంచి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకూ ఉపవాసదీక్షలు పాటిస్తారు. దీక్షలో రోజుకు ఐదు పూటలా నమాజు చేస్తారు. దీనికి అదనంగా ‘తరావిహ్’ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.

రాత్రి 8.30 నుంచి 10 గంటల వరకూ సాగే ‘తరావిహ్’ నమాజులో ఖురాన్ పఠనం చేస్తారు. విజయవాడలో వందేళ్లకు పూర్వమే మసీదులను ఏర్పాటు చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. సరాయి మసీదు, జుమ్మా మసీదుకు రంజాన్ మాసంలో రోజూ వందల సంఖ్యలో ముస్లింలు హాజరై సామూహిక నమాజ్‌లో పాల్గొంటారు. నగరంలోని వించిపేట, ఇస్లాంపేట, భవానీపురం, అరండల్‌పేట తదితర ప్రాంతాల్లో హలీం దుకాణాలు ఏర్పాటయ్యాయి.

> **పవిత్రమైన మాసం**
>
> 
>
> రంజాన్ మాసం చాలా పవిత్రమైనది. ఈ నెల రోజులు మానవ జీవనాన్ని ఎంతగానో ప్రభావితం చేసే అనేక విషయాలను ఖురాన్ వివరించింది. వాటిని ఆచరిస్తే మానవ జీవితం సన్మార్గంలో పయనిస్తుంది. భగవంతుడి కృప లభిస్తుంది.
>
> – నయీమ్ ఖదీర్, ఇమామ్, షాహీమసీద్, విజయవాడ

## రసవత్తరంగా పూటీ లాగుడు పోటీలు



సీనియర్ విభాగం ఎడ్ల పూటీ లాగుడు పోటీలు

నందిగామ రూరల్: మండలంలోని దాములూరు కూడలి సంగమేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో కల్యాణోత్సవాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న సీనియర్ విభాగం ఎడ్ల పూటీ లాగుడు పోటీలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో మొత్తం 14 జతల ఎడ్లు పాల్గొన్నట్లు రైతు కమిటీ సభ్యులు తెలిపారు. ఎనిమిది నిముషాల వ్యవధి, ఆరుగురు వ్యక్తులతో రెండు క్వింటాళ్ల దూరాన్ని లాగేందుకు ఎడ్ల జతలు పోటీ పడ్డాయి. అర్ధరాత్రి వరకు పోటీలు కొనసాగాయి. పోటీల్లో పాల్గొన్న ఎడ్ల జతల యజమానులకు మొమెంటోలను అందజేశారు.

**జూనియర్ విభాగం విజేతలు..**

సంగమేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన జూనియర్ విభాగం ఎడ్ల పూటీ లాగుడు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం సోపిరాలకు చెందిన విజయలక్ష్మి ఎడ్ల జత ఎనిమిది నిమిషాల వ్యవధిలో 3,514 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. కృష్ణాజిల్లా మోపిదేవి మండలం కె.కొత్తపాలెంకు చెందిన నాని ఎడ్ల జత 3,373 అడుగులు, గుంటూరు జిల్లా కాకుమాను మండలం గార్లపాడుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఎడ్ల జత 3,350 అడుగులు, కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం కళ్లంవారిపాలెంకు చెందిన హనూష్‌రెడ్డి ఎడ్లజత 3,323 అడుగులు, ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన ప్రభాకర్ రెడ్డి ఎడ్ల జత 3,279 అడుగులు లాగి వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచాయి. ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన విజేతలకు వరుసగా రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలను అందజేశారు. ఆరవ స్థానంలో నిలిచిన ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన శ్రీనివాసరెడ్డి ఎడ్ల జతకు ప్రత్యేక బహుమతిగా రూ.ఐదు వేలను అందజేశారు. కార్యక్రమంలో రెఫరీ నాగిరెడ్డి, సర్పంచ్ గాదెల వెంకటరామారావు, రైతు కమిటీ సభ్యులు గింజుపల్లి శ్రీనివాసరావు, సాంబశివరావు, వట్టికొండ చంద్రమోహన్, తులసీరావు, సిద్ధార్థ వీరబాబు, శ్రీరాంబ్రహ్మం, శ్రీనివాసరావు, నరసింహారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### కృష్ణాజిల్లాలో 94.87 శాతం పింఛన్ల పంపిణీ

చిలకలపూడి(మచిలీపట్నం): ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా జిల్లాలో శనివారం పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 2,35,229 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా 2,23,156 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లాలో ఉయ్యూరు అర్బన్, గన్నవరం, పెడన అర్బన్ ప్రాంతాలు పింఛన్ల పంపిణీలో మొదటి మూడు స్థానాలు సాధించాయి.

### లిడ్ క్యాప్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్లు కేటాయించాలి

చర్మకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుల్లా రాజారావు



జి.కొండూరు: చర్మకారుల కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చర్మకార సంక్షేమ అభివృద్ధి సంస్థ(లిడ్ క్యాప్)కు కూటమి ప్రభుత్వం రూ.300 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర చర్మకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుల్లా రాజారావు అన్నారు. జి.కొండూరులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజారావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లిడ్ క్యాప్‌కు చెందిన స్థలాలు, భవనాలు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి కబ్జాకు గురైన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకొని లిడ్ క్యాప్‌కు కేటాయించాలని కోరారు. అన్ని జిల్లాల్లో లెదర్ పార్కులను నిర్మించి చర్మకారుల జీవితాలలో వెలుగు నింపాలన్నారు. చర్మకారులు, డప్పు కళాకారులకు ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.2లక్షలను ఆర్థికసాయంగా అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జి.కొండూరు మండల పరిధి వెల్లటూరు గ్రామంలో మినీ లెదర్ పార్క్ నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ.5.5 కోట్లు నిధులు విడుదలయ్యాయని, పార్కు నిర్మాణం వెంటనే ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ పరిరక్షణ సమితి ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి బట్టిపర్తి రాజు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కురగంటి రాంబాబు, రాష్ట్ర చర్మకార సంక్షేమ సంఘం కార్యదర్శి బుల్లా రాజు, జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యురాలు సందిపాము లిల్లిమ్మ పాల్గొన్నారు.

# చంటిబిడ్డలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

- ఢిల్లీ, అహ్మదాబాద్ నుంచి పిల్లలను తీసుకొచ్చి విజయవాడలో విక్రయిస్తున్న వైనం
- ఐదుగురు మహిళలు అరెస్ట్



వివరాలనువెల్లడిస్తున్న సీపీ రాజశేఖరబాబు

విజయవాడస్పోర్ట్స్: ఢిల్లీ, అహ్మదాబాద్ ప్రాంతాల నుంచి నెలలు నిండని పసికందులను తీసుకొచ్చి విజయవాడ పరిసర ప్రాంతాల్లో సంతానం లేని దంపతులకు విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న ఐదుగురు మహిళలను ఎన్టీఆర్ జిల్లా పోలీస్ యంత్రాంగం అరెస్టు చేసింది. నిందితుల నుంచి ముగ్గురు పసికందులను, ఓ బాబును విక్రయించగా వచ్చిన రూ.4 లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు శనివారం విలేకరులకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు... పసిబిడ్డల విక్రయాలపై అందిన పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ ఎ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏసీపీ కె.లతా కుమారి, నార్త్ ఏసీపీ స్రవంతిరాయ్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్, నున్న పోలీస్ సిబ్బంది నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో సోదాలు నిర్వహించారు. ఆ ప్రాంతంలోని చంటి పాపలను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నిందితులైన విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బలగం సరోజిని, అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన షేక్ ఫరీనా, షేక్ సైదాబీ, ప్రకాష్‌నగర్‌కు చెందిన కొవ్వరపు కరుణశ్రీ, ప్రకాష్‌నగర్‌కు చెందిన పెదాల శిరీషను అదుపులోకి తీసుకున్నారు. వారిలో బలగం సరోజినికి కొన్నేళ్ల క్రితం నగరంలోని ఓ హాస్పిటల్ సమీపంలో విజయలక్ష్మితో పరిచయమైంది. ఆమె సూచన మేరకు సరోజిని పిల్లలు లేని, సంతానలేమితో బాధపడుతున్న మహిళలకు ఎగ్స్ డొనేట్ చేసి తద్వారా వచ్చిన డబ్బులను తీసుకుంది. సులభంగా డబ్బులు వస్తున్న నేపథ్యంలో మరికొంత మంది మహిళలతో ఎగ్స్ డొనేట్ చేయించి కమీషన్ తీసుకునేది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కి చెందిన ఓ మహిళ సూచన మేరకు పిల్లలను విక్రయించి తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు సరోజిని సిద్ధపడింది. ఢిల్లీకి చెందిన యువతి ప్రీతికిరణ్, అహ్మదాబాద్‌కు చెందిన యువకుడు అనిల్‌ను పరిచయం చేసుకుంది. ప్రీతికిరణ్, అనిల్ ఢిల్లీ, అహ్మదాబాద్ నుంచి విజయవాడకు తీసుకొచ్చిన చంటి బిడ్డలను సరోజిని రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షలకు కొనుగోలు చేసేది. ఈ పిల్లలను ప్రకాష్ నగర్‌లోని కరుణశ్రీ , పెదాల శిరీష ఇళ్లలో ఉంచేది. అనంతరం సరోజిని పలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ సంతానం కోసం ఇబ్బందులు పడే దంపతులను గుర్తించేది. వారితో ఆమె వద్ద ఉన్న బిడ్డలను విక్రయించేందుకు బేరం కుదుర్చుకునేది. ఆడ బిడ్డను రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు, మగ బిడ్డను రూ 4 లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయించేది. బేరం పూర్తయిన తర్వాత కరుణశ్రీ , శిరీష ఇళ్లలో ఉన్న చంటి బిడ్డలను షేక్ ఫరీనా, సైదాబీలు డబ్బులు చెల్లించిన దంపతులకు చేరవేసేవారు. చట్టబద్ధత ప్రకారం పిల్లలను దత్తత తీసుకునేందుకు విముఖత చూపించే దంపతులను సరోజిని టార్గెట్ చేసేది. సరోజిని గతంలో మేడ్చల్, ముంబయిలలో పిల్లలను అక్రమంగా విక్రయించిన కేసుల్లో అరెస్ట్ అయి జైలు జీవితం అనుభవించింది. గత ఏడాది ఆగస్ట్ నెలలో జైలు నుంచి విడుదలైంది. జైలు జీవితం అనుభవించిన తర్వాత సైతం ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. గడిచిన ఆరు నెలల్లో ఏడుగురు పిల్లలను ఢిల్లీ, అహ్మదాబాద్ చెందిన వ్యక్తుల నుంచి కొనుగోలు చేసింది. ఏలూరు, గుంటూరు ప్రాంతాలకు చెందిన దంపతులకు నలుగురు పిల్లలను అమ్మింది. మరో ముగ్గురు చంటి బిడ్డలను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఈ ముఠాను అత్యంత చాకచక్యంగా అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ చెప్పారు. నిందితులపై బీఎన్ఎస్ 143, 81, 87 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ కేసును ఛేదించిన టాస్క్‌ఫోర్స్, లా అండ్ ఆర్డర్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. సమావేశంలో డీసీపీలు గౌతమి సాలి, కె.జి.వి.సరిత, ఏడీసీపీలు జి.రామకృష్ణ, ఎ.శ్రీనివాసరావు, ఏసీపీలు కె.లతాకుమారి, స్రవంతిరాయ్ పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఎంబీబీఎస్ విద్యార్థిని మృతి



తాజ్‌అఫ్షా మృతదేహం

నందిగామ రూరల్: ఇబ్రహీంపట్నం(మైలవరం): రెండు నిమిషాల్లో కళాశాలకు చేరాల్సిన వైద్య విద్యార్థినిని రోడ్డు ప్రమాదం కారు రూపంలో బలి తీసుకుంది. మరో విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి వద్ద నిమ్రా వైద్యకళాశాల సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గుంటూరు శ్యామలానగర్‌కు చెందిన సయ్యద్ తాజ్ అఫ్షా (20), చిత్తూరు టౌన్ దుర్గాకాలనీకి చెందిన అలేజ్ అహ్మద్ జూపూడిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటూ స్థానిక నిమ్రా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్నారు. ఉదయం కళాశాలకు స్కూటీపై వెళ్తుండగా హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న తాజ్ అఫ్షా(20) తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న అలేజ్ అహ్మద్ తీవ్రంగా గాయపడింది. ఆమెను తొలుత సమీపంలో నిమ్రా వైద్యశాలకు, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన తాజ్ అఫ్షా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విజయవాడ ఏడీసీపీ జి.రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, సీపీ చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని సందర్శించి, ప్రమాదంపై ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దివ్యాంగులకు ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలు

వైఎస్సార్ సీపీ వికలాంగ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌రాజు, రమా

గుడ్లవల్లేరు: దివ్యాంగులకు పూర్తి ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలను అందిస్తున్నామని వైఎస్సార్ సీపీ వికలాంగ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు, రమా దంపతులు వెల్లడించారు. కిరణ్‌రాజు, రమా దంపతులు శనివారం తమ స్వగ్రామం మామిడికోళ్లలో మాట్లాడుతూ ది చేంజ్ మేకర్స్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో తమ ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చి 7, 8, 9 తేదీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చెప్పారు. మూడు రోజుల పాటు విజయవాడ వన్ టౌన్ సీవీ రెడ్డి హాల్‌లో ఏర్పాటు చేసే ఈ క్యాంపులో ప్రమాద వశాత్తు అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు జైపూర్ కృత్రిమ కాళ్లు, చేతులు పూర్తి ఉచితంగా సుమారు 400 మందికి అమరుస్తారని తెలిపారు. అవసరం ఉన్న దివ్యాంగులు వారి వైకల్య ధ్రువీకరణ పత్రం, పేరు, ఊరు, వివరాలు వాట్సాప్ చేసి ఎన్‌రోల్ చేసుకోగలరని కోరారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను 95505 45539, 83676 75615 నంబర్లకు వాట్సాప్ చేయాలని కిరణ్‌రాజు, రమా దంపతులు సూచించారు.

## మహిళా చట్టాలపై అవగాహన



విద్యార్థులకు మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కోనేరుసెంటర్: మహిళల రక్షణ కోసం అమలవుతున్న చట్టాల పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లలో విద్యార్థులకు మహిళా చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర, మహిళా సాధికారత, ఆర్థిక, రాజకీయ ప్రాధాన్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ సిబ్బంది పనితీరు, మహిళా ఫిర్యాదుల దర్యాప్తు, ఉమెన్ హెల్ప్ డెస్క్, మహిళల భద్రత, మహిళల హక్కులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలపై జరుగుతున్న ఘోరాలు, మహిళలకు జరిగే అన్యాయాలు వంటి విషయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థినులకు అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు సంధించిన ప్రశ్నలకు వారికి అర్థమయ్యేలా సమాధానాలు చెబు తూ వివరించారు. మహిళలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను ఏ విధంగా సంప్రదించాలనే అంశంపై అవగాహన కల్పించారు. మచిలీపట్నంలోని దిశ మహిళా పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యను క్వారీ గుంతలోకి నెట్టేసిన భర్త

ఇబ్రహీంపట్నం: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ భర్త తన భార్యను క్వారీ గుంతలోకి నెట్టేసిన సంఘటన కొండపల్లి శ్రామికనగర్ కొత్తగేటు ప్రాంతంలో శనివారం జరిగింది. ఆ మహిళ ఆర్తనాదాలు విన్న స్థానికులు అక్కడకు చేరుకుని ఆమెను కాపాడారు. కొండపల్లి సెక్టార్ ఎస్ఐ పాపారావు తెలిపిన కథనం మేరకు శ్రామిక నగర్‌కు చెందిన బత్తుల దుర్గారావు, భార్య హారిక మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరువురి పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగి ఇంటికి చేరుకున్న తర్వాత మళ్లీ ఇరువురి మధ్య వివాదం ముదిరింది. కోపోద్రిక్తుడైన భర్త పక్కన ఉన్న క్వారీ గుంతలోకి హారికను నెట్టేశాడు. ఆమె హాహాకారాలు విన్న స్థానికులు చీరలు, తాళ్లు వేసి క్వారీ గుంతలో నుంచి ఆమెను రక్షించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పాపారావు తెలిపారు.

## ఆరు ఇళ్లలో చోరీ

చందర్లపాడు(నందిగామ రూరల్): పట్టపగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు మూడు గ్రామాల్లో ఆరు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో శనివారం మధ్యాహ్నం తాళాలు వేసి పొలం పనులకు వెళ్లిన మూడు ఇళ్లలో చోరీ జరిగింది. మూడు ఇళ్లలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాల్లో ఉన్న రూ.1.76 లక్షల నగదు, 22 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు సమాచారం.

**కాండ్రపాడులో..**

చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామంలోని రెండిళ్లలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన చిన్న వెంకటరెడ్డి నివాసంలో బీరువా పగలగొట్టి రూ.12 లక్షల విలువ చేసే బంగారు నగలు, రూ.15 వేల నగదు చోరీకి గురవగా, మహేశ్వరరెడ్డి ఇంట్లో బీరువాను పగలగొట్టి రూ. 1.50 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను అపహరించినట్లు బాధితులు పేర్కొంటున్నారు. ఎస్ఐ దుర్గామహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**లింగాలపాడులో...**

నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో కనిశెట్టి గాంధీ ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి 42 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.40వేలు నగదు చోరీకి గురైందని బాధితుడు ఫిర్యాదు చేశారు. ఉదయం పొలం పనులకు వెళ్లి సాయంత్రం వచ్చి చూడగా తాళాలు పగలగొట్టి ఉన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఐ వైవీఎల్ నాయుడు, ఎస్ఐ అభిమన్యు క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

**మొగల్‌రాజపురం బ్రాంచ్**
డి.నెం.40-9-32, ఆచార్య రంగ నగర్, సిద్ధార్థ విద్యాసంస్థల ఎదురుగా, బెంజి సర్కిల్ దగ్గర, విజయవాడ-520010.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**Notice of sale under Rule 6(2) & 8(6) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన) బకాయి మొత్తము వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికి ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు ప్రతి ఖాతాకు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆధారం.

**ఈ వేలం తేది మరియు సమయం: 18-03-2025, ఉ.11.00 గం. నుండి సా.03.00 గం. వరకు**

| |
|---|
| పోర్టల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి అకౌంట్, విజయవాడ జోన్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్: IDIB 000 G001 |
| ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 01-03-2025 నుండి 17-03-2025 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. వరకు |
| టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 01-03-2025 నుండి 17-03-2025 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 04.00 గం. వరకు |
| ఇ.యం.డి సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 17-03-2025 |

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. **మెస్సర్స్ మహది స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్**, కార్యాలయ చిరునామా: డి.నెం. 1-2, కేసర గ్రామం & గ్రామ పంచాయితీ, కంచికచర్ల మండలం, కృష్ణాజిల్లా. 2. **శ్రీ. ఎం.డి. మొయిన్ పాషా-(మేనేజింగ్ డైరెక్టర్)**, తండ్రి: మహమ్మద్ అలీమియా, హౌస్ నెం. 18-10/2-6, కేదారేశ్వరపేట, 7వ లైన్, విజయవాడ (పట్టణ) కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520003. 3. **శ్రీమతి రజియా బానో-డైరెక్టర్**, భర్త: మొయిన్ పాషా, హౌస్ నెం. 18-10/2-6, కేదారేశ్వరపేట, 7వ లైన్, విజయవాడ (పట్టణం) కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520003. 4. **ఎం.డి. మహబూబ్ బాసు-హామీదారు**, భర్త: అలీమియా, హౌస్ నెం. 18-10/2-6, కేదారేశ్వరపేట, 7వ లైన్, విజయవాడ (పట్టణం) కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003.

బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది.28-02-2025 నాటికి రూ.5,25,00,000/- ప్లస్ రియలైజేషన్ తేది వరకు వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి-1:** కృష్ణాజిల్లా, కంచికచర్ల మండలం, కేసర గ్రామం & గ్రామ పంచాయితీ, కంచికచర్ల ఎస్.ఆర్.ఓ పరిధిలో ఆర్.ఎస్ నెం. 161-1బి-1, సమీప డి.నెం. 1-2లో ఎకరా 3.17 సెంట్ల విస్తీర్ణంలో భూమిపై ప్రతిపాదిత నిర్మాణంతో పాటు శ్రీ ఎండి. మొయిన్ పాషా గారికి చెందినది. అమ్మకపు దస్తావేజు ప్రకారం హద్దులు: **తూర్పు:** కంచికచర్ల పొలిమేరలు (రహదారి ఆమోదించిన ప్రణాళిక ప్రకారం) **దక్షిణం:** షేక్ కరీమ్ షరీఫ్ గారి ఆస్తి, **పడమర:** అబ్దుల్ రహీమ్ గారి ఆస్తి, **ఉత్తరం:** చందోలు వెంకటేశ్వరరావు గారి ఆస్తి.

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు ఋణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ.4,00,00,000/- |
| ధరావత్తు : రూ.40,00,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/- |
| ప్రాపర్టీ ఐడి.నెం: IDIB 6869328009 | |

**ఆస్తి-2:** ఏపి, కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.768/2 భాగం, "మహేశ్వరి టవర్స్"లోని బ్లాక్ నెంబరు-2, మూడవ అంతస్తులో మొత్తం 1000 చ.గ.ల విస్తీర్ణంలో 25.00 చ.గ.ల అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటాలో నివాస ఫ్లాట్ నెం.టీ-ఈ శ్రీ మొయిన్ పాషా గారికి చెందినది: హద్దులు: **తూర్పు:** సాధారణ కారిడార్ కొంత వరకు మరియు శూన్యాకాశము కొంతవరకు, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు ఋణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ.15,00,000/- |
| ధరావత్తు : రూ.1,50,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- |
| ప్రాపర్టీ ఐడి.నెం: IDIB 6869328009 | |

**చరాస్తి :** మెస్సర్స్ మహది స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్.ఎస్ నెం.161-1బి-1, సమీప డి.నెం.1-2, కేసర గ్రామ పంచాయితీ, కంచికచర్ల మండలం, కృష్ణా, ఏపి-521185. వద్ద ఉన్న యంత్రాలు.

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు ఋణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ.34,65,000/- |
| ధరావత్తు : రూ.3,04,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/- |
| ఈ-వేలం తేది & సమయం : 18-03-2025 - ఉ. 11 గం. నుండి మ. 3 గం.లకు | |

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు) బిడ్డరు దారులు సంబంధిత ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd. వారి వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెం.82912 20220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు support.baanknet@psballiance.com కు ఇమెయిల్‌లో సంప్రదించగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://baanknet.com మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరాల కొరకు దయచేసి PSB Alliance Pvt. Ltd. ను సంప్రదించండి. హెల్ప్ డెస్క్ నెం: 8291220220.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ https://baanknet.com నందు సంప్రదించగలరు.

తేది: 28.02.2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ ఆఫీసు, విజయవాడ

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన ఋణము తిరిగి చెల్లించమని పలుమార్లు డిమాండ్ నోటీసు పంపినప్పటికీ, సదరు ఋణము తీర్చనందున సదరు ఆభరణములు/ వస్తువులు "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం పబ్లిక్ ఆక్షన్ ద్వారా వేలం వేయబడును. ఈ ప్రకటన అర్హత ఖాతాదారులకు వర్తించును. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు తేది: 20-03-2025, మ॥3.00 గం॥లకు వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో వేరుగా అప్పులు ఏమైనా ఉన్నచో పై జాతి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు జమచేయబడును.

| క్ర. నెం | ఖాతాదారుల పేర్లు | ఖాతా నెంబరు | ఎన్‌పిఎ/ఓవర్ డ్యూ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| **వేలం తేది & సమయం: 20.03.2025, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: కొల్లపూడి బ్రాంచ్, ఎన్‌టిఆర్ జిల్లా., ఫోన్: 91071 52554** | | | | | |
| 1 | వి. మరియమ్మ | 82260600002740 | 08-07-2024 | 44,990/- + వర్తించని వడ్డీ | 13.5 |
| 2 | వి. మరియమ్మ | 82260600002741 | 08-07-2024 | 68,808/- + వర్తించని వడ్డీ | 20.00 |
| 3 | ఎస్. గాయత్రి నాగ భవాని | 82260600007731 | 09-07-2024 | 33,000/- + వర్తించని వడ్డీ | 7.00 |
| **వేలం తేది & సమయం: 20.03.2025, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: మొవ్వ బ్రాంచ్, కృష్ణా జిల్లా., ఫోన్: 91218 78666** | | | | | |
| 1 | పాకలపాటి విజయ ప్రేమ రవి కుమార్ | 82250600007372 | 09-04-2024 | 58,507/- + వర్తించని వడ్డీ | 19.00 |
| **వేలం తేది & సమయం: 20.03.2025, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: నందికూరు బ్రాంచ్, కృష్ణా జిల్లా., ఫోన్: 99861 32224** | | | | | |
| 1 | శ్రీ దుట్టా సుధాకర్ | 60590600005277 | 08-09-2024 | 30,107/- + వర్తించని వడ్డీ | 7.4 |
| **వేలం తేది & సమయం: 20.03.2025, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా., ఫోన్: 9959343983** | | | | | |
| 1 | పొలూరి లక్ష్మి | 12210600018346 | 20-07-2024 | 1,95,631.55/- + వర్తించని వడ్డీ | 48.10 |
| **వేలం తేది & సమయం: 20.03.2025, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: విజయవాడ మెయిన్ బ్రాంచ్, ఎన్‌టిఆర్ జిల్లా., ఫోన్: 88868 66354** | | | | | |
| 1 | హరీష్ గోవిందాని | 05160600004821 | 28-12-2024 | 2,50,000/- + వర్తించని వడ్డీ | 59.200 |

తేది : 01-03-2025 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా